వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 28 జూన్ 2025



## డ్రగ్స్ రహిత నిర్మూలన అవగాహన కార్యక్రమం

**అవగాహన కల్పించిన మేడిపల్లి సీఐ.గోవింద రెడ్డి, డిఐ.బాల స్వామి.**

**నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని, ఎ విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న డైరెక్టర్ దివ్య.**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 26 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మత్తు పదార్థాల రహిత నినాదమే లక్ష్యంగా ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా, మాదకద్రవ్యాల వ్యతిరేక మరియు నిర్మూలన అవగాహన వారోత్సవాలు-2025 ముగింపు లో భాగంగా ఈ రోజు డ్రగ్స్ మాదకద్రవ్యాల వ్యతిరేక మరియు నిర్మూలన ర్యాలీని మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మరియు స్కూలు విద్యార్థినీ ,విద్యార్థులతో కొర్రముల చౌరస్తా, నారపల్లి నుండి వరంగల్ జాతీయ రహదారి మీదుగా దివ్య నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాలని, మత్తు పదార్థాల జోలికి విద్యార్థులు వెళ్లకూడదని, తెలంగాణ రాష్ట్రం నినాదం లో భాగంగా డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. అలాగే ఎవరైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు డ్రగ్స్ ,అమ్ముతున్న, సేవిస్తున్న వెంటనే పోలీసులకు,(టి.జి.ఎన్.ఎ.బి) ఎమర్జెన్సీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని, అలాగే తమకు తెలిసిన వాళ్లలో స్నేహితులు ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారి గురించి పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే వారిపైన ఎటువంటి కేసులు లేకుండా కౌన్సిలింగ్ (డి అడిక్షన్-రీహాబిలిటేషన్ సెంటర్స్ ద్వారా వారిని వ్యసనాల బారిన పడకుండా, వ్యసనాల నుంచి దూరం చేసే విధంగా పోలీసులు కృషి చేస్తారని తెలియపరచున్నాము అని, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు పాత్ర నిర్వహించి డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ- డ్రగ్ ఫ్రీ ఫ్యూచర్) తోడ్పడాలని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి, సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డిఐ. బాలస్వామి, ఎస్సైలు, మరియు సిబ్బంది ,నల్ల మల్లా రెడ్డి కాలేజీ డైరెక్టర్, దివ్య మరియు విద్యార్థిని, విద్యార్థులు దాదాపు 1000 మంది పాల్గొన్నారని తెలిపారు.



## బోడుప్పల్‌లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన తోటకూర వజ్రేష్ యాదవ్‌కి సన్మానం**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 26 బోడుప్పల్ : గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడంలో ముఖ్య పాత్ర పోషించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ని సన్మానించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ డిసిసి కిషన్ నాయక్ అంతిమయాత్ర

**యాత్రలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 27: పాండురంగాపురం తండా నందు ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ డీసీసీ సభ్యులు కిషన్ నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. గురువారం అయన అంతిమ సంస్కారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది పాడే మోసి దగ్గర ఉండి దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల అర్జున్ రావు అంతోటి పాల్ పాల్వంచ మండలం ప్రెసిడెంట్ నూకల రంగారావు, కృష్ణ దేవిలాల్ నాయక్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజం అభివృద్ధి

**నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు మౌలిక వసతులు కల్పన.....**

**హుజుర్నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతా.....**

**ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల టాపర్లకి గోల్డ్ మెడల్......**

**7.25 కోట్లతో జూనియర్ కళాశాల, 4.65 కోట్లతో డిగ్రీ కళాశాలలకి శంకుస్థాపన**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్ జూన్ 27 ( వాయిస్ టుడే ప్రతినిధి): విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమదా ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజుర్ నగర్ లో 7.25 కోట్లతో నిర్మాణ చేయనున్న నూతన జూనియర్ కాలేజీ, 4.65 కోట్లతో నిర్మాణం చేయనున్న డిగ్రీ కాలేజీ భవనాలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో ఉన్నత వర్గాల పిల్లలు ఉన్నత విద్యలు ఎలా అభ్యసిస్తారో నిరుపేదల పిల్లలకు కూడా అదేవిధంగా ఉన్నత విద్య అభ్యసించడానికి మౌలిక వసతులు కల్పించేందుకు జూనియర్,డిగ్రీ కళాశాలలకు నూతన భవనాలను మంజూరు చేయడం జరిగిందని అందుకుగాను రూ,,11.90 కోట్లు కేటాయించడం జరిగినదని మంత్రి అన్నారు. ప్రపంచంలో విద్య కంటే గొప్ప విషయం మరొకటి లేదని అందుకుగాను తనవంతుగా కృషి చేస్తానని నియోజకవర్గంలోని కళాశాలలకు, పాఠశాలలకు ఎల్లవేళలా నా సహకారం ఉంటుందని, పిల్లలకు సరైన విద్య అందిస్తే వారి జీవితంలో వెలుగు నింపి, వారి జీవితానికి తోడు కల్పించిన వారం అవుతామని అన్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజీలకు ఆరు లక్షల రూపాయలతో కంప్యూటర్లు, ప్రింటర్లు అందించడం జరిగినదని అలాగే మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజీ లకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అందుకుగాను భవనాలకు మరమ్మతులు జరిపిస్తానని, జంబో ఫ్యాన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు మంజూరు చేపిస్తానని అలాగే మంచినీటి సదుపాయం కల్పనకు కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేపిస్తానని మంత్రి అన్నారు. నేను కళాశాలలో చదువుకోలేదని అలాంటి కళాశాల జీవితం అనుభవించాలని నాకు ఎప్పటినుంచో కోరిక ఉండేదని 16 సంవత్సరాలకే మిలటరీలో చేరి మిలిటరీ స్కూల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేశానని ఆ తరువాత యుద్ధ విమాల పైలెట్ శిక్షణ తీసుకొని చైనా, పాకిస్తాన్ బోర్డర్ లో పనిచేసి మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపానని మంత్రి అన్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో టాపర్ విద్యార్థులకు నా యొక్క వ్యక్తిగత నిధుల నుండి గోల్డ్ మెడల్ అందిస్తానని అందుకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి హుజూర్నగర్ నియోజకవర్గన్ని విద్యలో ముందు ఉంచాలని అన్నారు. రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు రాబోవు కాలంలో మరిన్ని అందిస్తానని పేదలకు సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.

ఈ కార్యక్రమం ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఇ డబ్ల్యూ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శైలజ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డిప్యూటీ ఇంజనీర్ రమేష్, జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామారావు, మైనారిటీ రిజిస్ట్రేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ రహన బేగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐ కళాశాలలో శిక్షణ పొందుతున్న గిరిజన యువతకు వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 27: స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ స్కీం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాలలో పలు వృత్తులలో నైపుణ్యం సాధించిన యువకులకు వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ చేతులు మీదుగా అందజేయడం జరిగింది.మొత్తం 10 యూనిట్లను అందజేయడం జరిగింది.ఒక్కో యూనిట్ ధర 55,000/- రూపాయలని తెలిపారు.ఐ.టి.ఐ.కాలేజీ, రుద్రంపూర్ నందు వెల్డింగ్ వర్క్ షాప్ లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీమ్ (ఎస్సీ ఏ) ద్వారా గత నెలలో కాట్స్,చైర్స్ టేబుల్స్ (ఫర్నిచర్) ను వెల్డింగ్ వృత్తిలో నైపుణ్యం పొందిన గిరిజన యువతతో తయారు చేయించడం జరిగిందని కళాశాల యాజమాన్యం అధికారులు ఎస్పీ కి వివరించారు.ఆ ఫర్నిచర్ ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు,వెల్డింగ్ మిషన్స్ టూల్ కిట్స్ ను వెల్డింగ్ ట్రైనీస్ కు శుక్రవారం డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.అనంతరం ఐటిఐ కళాశాల నందు గల మెకానికల్,ఎలక్ట్రికల్,ఫిట్టర్ తదితర విభాగాలను ఎస్పీ సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో విజయం సాధిస్తారని సూచించారు.ఎలాంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా,మంచి స్నేహితులను ఏర్పరుచుకుని తాము నిర్దేశించుకున్న గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు.వృత్తి నైపుణ్యంతో జీవితంలో విజయం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.జిల్లాలోని ఆదివాసీ,గిరిజన యువత అభివృద్ధి వరకూ పోలీస్ శాఖ కూడా అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా కొత్తగూడెం డీస్పీ రెహమాన్ , ఐ.టి.ఐ కాలేజీ ప్రిన్సిపాల్, డిఆర్డిఏ ఏపీఎం వెంకయ్య,ఐ.టీ.ఐ కాలేజీ స్టాఫ్ మరియు వెల్డింగ్ ట్రైనీస్ పాల్గొనటం జరిగింది.

## జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కడెం లింగయ్య, ఉప్పుల రమేష్ ఎన్నిక



సూర్యాపేట: గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం( జి ఎం పి ఎస్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కడెం లింగయ్య, ఉప్పుల రమేష్ లు ఎన్నికయ్యారని జి ఎం పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర కమ్యూనిటీ హాల్ లో జరిగిన గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలో నూతన కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కడెం లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల రమేష్, గౌరవ అధ్యక్షులుగా వీరబోయిన రవి, జిల్లా ఉపాధ్యక్షులుగా కంచు గట్ల శ్రీనివాస్, పాశం వెంకట్ నారాయణ,గుండాల లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శిగా వజ్జా వినయ్, వీరబోయిన సైదులు, పిల్లి వీరమల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా బోల్లం గోపాలకృష్ణ, బట్టు కొమరెల్లి, నారసాని వెంకటేశ్వర్లు, దాసరి లింగయ్య, సింగం వెంకన్న, గౌని వెంకన్న, రాజుల నాగరాజు, చిట్లేంకి యాదగిరి, కన్నెబోయిన ఎర్రయ్యలను ఎన్నుకున్నారు.

## సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి గుడ్ల వెంకటేష్ ఎన్నిక



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్-27 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ నూతన కమిటీ సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గుడ్ల వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వంగా ఉందని, గతంలో పార్టీ ఆదేశాల మేరకు ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టినట్లు, భవిష్యత్తులోనూ అదే నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ గౌరవాన్ని మరింత పెంచే దిశగా బాధ్యతలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల ఆశీస్సులతో ముందుకెళ్తానని గుడ్ల వెంకటేష్ చెప్పారు. అనంతరం, ఈ విజయానికి తోడ్పడిన పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, నా ఎన్నికకు మద్దతు తెలిపిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి , మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, అలాగే నన్ను విశ్వసించి బాధ్యత అప్పగించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, కామిని రాజేంద్ర ప్రసాద్, వేగోళం శ్రీనివాస్, కొమ్ము తిరుపతి లకు బిజెపి పట్టణ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు..

# హుస్నాబాద్‌లో మంత్రులకు అడుగడుగున జననీరాజనం

**50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం,150 పడకల ఆసుపత్రి & హుస్నాబాద్ కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి కి శంకుస్థాపన**

**హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు**



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 27 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా : హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హస్పిటల్ వరకు జరిగింది. హుస్నాబాద్ లో 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాల కు మంత్రులు శంకుస్థాపన చేశారు.అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్ , ఐసీయూ, ఎన్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ , ల్యాబ్ ,ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు.77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని నాలుగు వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ -2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు.82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి,77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. నూతనంగా 11.50 కోట్ల రూపాయలు తో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు.